విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 18,నవంబర్ 2023

రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యం

ఏపీ రైతు సంఘం 10వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పంపన్న గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జీ రంగన్న, సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో ఎమ్మిగనూరులో డిసెంబర్ 18,19 తేదీలలో నిర్వహించిన ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా 10,వ మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు రాక రైతులు వేసిన పంటలు ఎండిపోయిన రైతుల అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న సందర్భంలో రాష్ట్రంలో 440 మండలాలలో కరువు నాట్యం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం విడ్డూరంగా ఉందని వారు తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని పశ్చిమ ప్రాంతం కరువు వల్ల 60 వేల కుటుంబాలు పైబడి వలసలు పోవడం జరిగిందని ఈ వలసల నివారించడంలో కానీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని కల్పించడంలో కానీ రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం కరువుకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కర్నూలు జిల్లాలో 24 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ కరువు సహాయక చర్యలు చేపట్టడం మర్చిపోయిందని వారు తెలిపారు. ఈ సందర్భంగానే రైతాంగ సమస్యలు సాధన కోసం డిసెంబర్ 18,19 తేదీలలో ఎమ్మిగనూరులో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 10,వ జిల్లా మహాసభలలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఈ జిల్లా మహాసభలు విజయవంతం కోసం పెద్దఎత్తున రైతుల పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బిటి చిన్నాన్న, రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతప్ప, ఎమ్మిగనూరు రైతు సంఘం మండల అధ్యక్షుడు కేజీ జబ్బర్,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్,ఏఐఎస్ఎఫ్ జిల్లాసహాయ కార్యదర్శి విజయేంద్ర, ప్రజా సంఘాల నాయకులు మల్లికార్జున గౌడ్, నరసింహులు,షరీఫ్ రవి పాల్గొన్నారు.

తాహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు మండల తాహశీల్దార్ అధికార పార్టీ నాయకులకు రాచ మర్యాదలతో సమయం కేటాయించి పనులు చేస్తే, సాధారణ ప్రజలతో సమస్యలను పరిష్కరించమని వస్తే మాట్లాడడానికి కూడా ఇష్టపడని తాహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర తెలిపారు. అనంతరం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన తాహశీల్దార్ అధికార పార్టీ నాయకులకు సమయం కేటాయిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తారు, కానీ సాధారణమైన ప్రజల వస్తే వాళ్ళ సమస్యలు వినడానికి కూడా ఇష్టపడకుండా వారిని బయట నిలపడడం జరుగుతుందని కాబట్టి అధికార పార్టీ నాయకులకు ఊడిగం చేసే తాహశీల్దార్ తక్షణమే వైసీపీ కండువా కప్పుకోవాలని వారు తెలిపారు.తాహశీల్దార్ కార్యాలయాన్ని వైసిపి కార్యాలయంగా మార్చిన ఘనత ప్రస్తుత తాహశీల్దార్ కే దక్కిందని వారు తెలిపారు.సామాన్యమైన ప్రజల పనిచేయని తాహశీల్దార్ ను విధుల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తాహశీల్దార్ పద్ధతి మార్చుకుని ప్రజలందరిని ఒకే విధంగా చూడాలని లేనిఎడల క్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని వారిచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఖాదర్, నరసింహుడు, సమీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర - ఆస్పరి : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రకృతి అందాలు అనే అంశంపై చిత్రలేఖన పోటీని నిర్వహించినట్లు గ్రంథాల అధికారి విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గొప్ప వారసత్వ సంపద కలిగి ఉందని, విద్యార్థులు ప్రకృతి అందాలపై అవగాహన పెంచుకున్నప్పుడే విలువతో కూడిన సమాజనం ఏర్పడుతుందని, విద్యార్థులు చదువుతోపాటు సంగీతం, నాట్యం, చిత్రలేఖనం, క్రీడలపై ప్రావీణ్యం సంపాదించాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీన బహుమతులను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రలేఖన పోటీల్లో ఉపాధ్యాయులు జైపాల్, విజేత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, నోబుల్, నారాయణ ప్రైమ్ స్కూల్ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత ఓటరు నమోదుకు ధరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : అర్హులైన యువకులందరూ కొత్తగా ఓటరు నమోదుకు ధరఖాస్తు చేసుకోవాలని మంత్రాలయం నియోజకవర్గ ఆర్ ఓ రమా సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో బీఎల్ఓలకు సమావేశం నిర్వహించారు.మండల పరిధిలోని హనుమాపురం, రాగిమాన్ దొడ్డి, గంగులపాడు,దొడ్డిమేకల, హెచ్ మురవణి పెద్దకడబూరు తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి మౌళిక వసతులపై ఆరాతీశారు పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి వసతి,కరెంటు, ర్యాంపు వంటివి ఉండాలని,ఏవైనా కొరతలు వుంటే తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఏర్పాటు చేసిన బీఎల్ఓల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2024లో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాలో సవరణలు మొదలయ్యాయని ఇందులో భాగంగా అర్హులైన యువతీ యువకులు కొత్తగా ఓటర్ నమోదుకు ఫాం6ను బీఎల్ఓలకు సమర్పించాలని కోరారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులను జాగ్రత్తగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేష్, ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా అందజేత

విశాలాంధ్ర - మద్దికేర : మండల కేంద్రమైన మద్దికేర గ్రామంలో హరిజన వీధిలో తాలూరు ఆంజనేయులు అనారోగ్యముతో మరణించడం జరిగినది. అందువల్ల వైయస్సార్ బీమా తక్షణ సహాయం కింద మృతుడి భార్య కి, తాలూరు ఎర్రమ్మకి సర్పంచు బండారు సుహాసిని,రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు, చేతుల మీదుగా పదివేల రూపాయలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ డి శ్రీనివాస్, పంచాయతీ సలహాదారు బండారు ఆంజనేయులు సచివాలయం సెక్రెటరీ కర్ణకుమారి, మరియు వేల్ ఫర్ అసిస్టెంట్ శశికళ, ఉప సర్పంచ్ భర్త ముష్టురు రామాంజనేయులు,వార్డు మెంబర్లు వరప్రసాద్, రుతమ్మ, మరియు వైసిపి నాయకులు, వాలంటీర్స్,పాల్గొనడం జరిగినది.

ఇండియన్ ఎకానమీ అసోసియేషన్ కు బండారి ధనుంజయ ఎంపిక

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండల పరిధిలోని పొట్లపాడు గ్రామానికి చెందిన బండారి ధనుంజయ కడపలోని యోగి వేమన యూనివర్సిటీ లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగంలో ప్రొఫెసర్ శ్రీనివాసులు బయినేనీ దగ్గర భారతదేశంలో గ్రామాలలో ఉపాధి పెరుగుదల అనే అంశంపై పిహెచ్డి (పరిశోధన) చేస్తున్నాడు. అయితే 2023 డిసెంబర్ 27 నుండి 29 వరకు ఒడిశా లోని భువనేశ్వర్లో జరిగే ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ (ఐ ఈ ఎ) 106వ వార్షికోత్సవ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి దేశ ,విదేశాల నుంచి ప్రొఫెసర్లు, ఎకనామిక్స్ నిపుణులు ఈ సమావేశనికి పాల్గొంటారు. ఈ సమావేశానికి యోగి వేమన యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగం నుంచి తనను ఎంపిక చేయడం గర్వించదగ్గ విషయమని బండారి ధనుంజయ తెలిపారు.

బిజెపి కన్వీనర్ గా రంజిత్ కర్ని ఎంపిక

విశాలాంధ్ర - పత్తికొండ : భారతీయ జనతా పార్టీ పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీ నర్‌గా రంజిత్ కర్ని, కోకన్వీనర్‌గా గోవర్ధన్‌లు ఎంపికయ్యారు. వారు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తమపై నమ్మ కం ఉంచి ఈ పదవులకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అవలంబి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేపడతామని తెలిపారు. పత్తికొండ నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

నిరుపేద రైతులకు భూ పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర - కృష్ణగిరి : మండలంలో సెంటు భూమిలేని 58 మంది రైతులకు భూపట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తాసిల్దార్ రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి స్థానిక కార్యాలయంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ఉన్నతాధికారి ఆదేశాల మేరకు మండలంలో భూమిలేని నిరుపేద కుటుంబాలను గుర్తించి ప్రభుత్వం భూపంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. వివిధ గ్రామాల్లో 58 మంది రైతులకు గాను 70 ఎకరాల 65 సెంట్లు భూమిని పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అలాగే ఓల్డ్ అసైన్మెంట్ ప్రకారం 20 సంవత్సరాల క్రితం పట్టా ఉండి అదే రైతు సాగులో ఉండాలి లేదా వారసత్వం వారైనా ఉండాలి. అలాంటి రైతులు మండలంలో 82 మంది రైతులను గుర్తించి 165 ఎకరాల 24 సెంట్లు భూమికి పూర్తి హక్కులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మండలంలో ఇనాం భూములు సాగు చేసుకుంటూ అనుభవంలో ఉన్న 1452 మంది రైతులకు 2787.49 ఎకరాలు భూములకు పూర్తి హక్కులు కల్పిస్తూ క్రయవిక్రయాలు చేసుకుని హక్కు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వీఆర్వోలు ప్రసాదయ్య, వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్ రెడ్డి, గిడ్డయ్య, మద్దిలేటి, గిడ్డయ్య, నాగరత్నమ్మ, అయ్యన్న తదితరులు ఉన్నారు.

జోరుగా.. అక్రమ సిలిండర్ల వ్యాపారం

విశాలాంధ్ర - హొలగుంద :మండల కేంద్రమైన లో అక్రమ గ్యాస్ సిలిండర్ల వ్యాపారం జోరుగా సాగుతుందని ప్రజలు ఆరోపించారు.గ్యాస్ సిలిండర్లు అమ్మే మధ్య దళారులు ఇండియన్ గ్యాస్ భారత్ గ్యాస్ తదితర గ్యాస్‌లను అమ్ముతూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. గ్యాస్ సిలిండర్ల నుండి దొంగ చాటున గ్యాస్ను అక్రమంగా లాగేసుకోవడం వల్ల ప్రతి సిలిండర్ 2 కేజీల వరకు బరువు తగ్గుతుందని ప్రజలు శుక్రవారం తెలిపారు.అక్రమ గ్యాస్ సిలిండర్ల వ్యాపారస్తులు మధ్య దళారులు గ్యాస్ సిలిండర్ నిర్ణీత ధరలకు అమ్మకుండా అధిక ధరలకు అమ్ముకొని దండుకుంటున్న సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆరోపించారు.వందలాది సిలిండర్లను అక్రమంగా ఇరుకు గదుల్లో వీధు ల్లో పెట్టడం వల్ల ప్రమాదంగా పేలితే ఎవరు బాధ్యత తీసు కుంటారని ప్రజలు అధికారులను ప్రశ్నించారు.గ్యాస్ సిలిండర్లను అక్రమంగా ఇండ్లలో పెట్టుకోవడం వల్ల భయంగా ఉందని కాలనీ ప్రజలు పేర్కొన్నారు. అక్రమ గ్యాస్ సిలిండ ర్లను మధ్య దళారులు జోరుగా అమ్ముకుంటున్న సంబంధి త అధికారులు ధృతరాష్ట్రంలో ఉన్నారని ప్రజలు విమర్శిం చారు.సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని అక్రమంగా జరుగుతున్న గ్యాస్ సిలిండర్ వ్యాపారాన్ని అరికట్టాలని గ్యాస్ సిలిండర్లు అక్రమంగా ఇండ్లలో వీధుల్లో పెట్టకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. తాసిల్దార్ హుస్సేన్ సాబ్ మాట్లాడుతూ తమ దృష్టికి రాలేదని ఫిర్యాదిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.

జిల్లా ఈత పోటీల ఎంపికలు

విశాలాంధ్ర-కర్నూల్ లీగల్: డిసెంబర్ 28,29,30 తేదీలలో బెంగళూరు నందు దక్షిణ ప్రాంత సౌత్ జోన్ ఈతపోటీలు నిర్వహించబోతున్నారు. జట్టును ఎంపిక చేయుటకు రాష్ట్రస్థాయి పోటీలు నవంబర్ చివరి వారంలో జరగబోతున్నట్లు సిమ్మింగ్ అధ్యక్షులు వి.నరసింహ ఆచారి కార్యదర్శి జి.నరసింహులు శుక్రవారం ఒక ప్రకటనల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొనే ముందు జిల్లా జట్టు ఎంపికలు ఆదివారం ఉదయం 11 గంటలకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వారి ఈత కొలను కిసాన్ ఘాట్ రోడ్డు కర్నూలు నందు ఎంపికలు జరుగును ఈ పోటీలకు పాల్గొని విద్యార్థిని విద్యార్థులు ఈత క్రీడాకారుల తప్పనిసరిగా సిమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి గుర్తింపు పత్రం కలిగి ఉండాలి. బాల బాలికలకు గ్రూప్ వన్ 15 సంవత్సరాల నుంచి 17 సంవత్సరాలకు వరకు 2006 ,2007, 2008,వ సంవత్సరంలో పుట్టిన వారు మాత్రమే, గ్రూప్ టు12 నుండి 14 సంవత్సరాలు లోపు 2009, 2010, 2011,సంవత్సరం లోపల పుట్టిన వారు మాత్రమే గ్రూప్ 3 పది సంవత్సరాల నుండి 14 సంవత్సరాలు 2012,2013సంవత్సరాల్లో పుట్టిన వారు రావాలని వారు తెలిపారు.సిమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి సిమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఐడి కార్డు,పుట్టిన తేదీ సర్టిఫికెట్,ఆధార్ కార్డు తీసుకొని ఆదివారం 10 గంటలకు జిల్లా క్రీడా సాధికార సంస్థ వారి ఈతకొలను కిసాన్ గట్టు రోడ్డు కర్నూలు నకు రావలెను మరిన్ని వివరాలకు నరసింహ చారి అధ్యక్షులు జిల్లా ఈత సంఘం వారి 9966 190117నెంబర్కు చేరవాణిలో సంప్రదించగలరని కోరడమేంది.

ఉపాధి హామీ లో వంద శాతం లక్ష్యాన్ని సాధించక పోతే చర్యలు తప్పవు

- ▶▶డిసెంబర్ 15 వ తేదీ నాటికి 17 వేల ఇళ్లు పూర్తి కావాలి
- ▶▶కుల గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి
- ▶▶ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రతి సచివాలయం పరిధిలో జరగాలి
- ▶▶కలెక్టర్ డా.జి.సృజన

విశాలాంధ్ర - కర్నూలు జిల్లా పరిషత్ : జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలులో లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నారని, సోమవారం నాటికి ఉపాధి హామీ లో వంద శాతం లక్ష్యాన్ని సాధించక పోతే చర్యలు తప్పవు అని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఎంపిడిఓ లను హెచ్చరించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఈఓ పీఆర్డీలు, హౌసింగ్, పంచాయతీ రాజ్ శాఖ ల ఇంజనీర్లు, హౌసింగ్ కాంట్రాక్టర్ లతో ఉపాధి హామీ, హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు, ఆడుదాం ఆంధ్ర తదితర అభివృద్ధి అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం అమలుపై సమీక్ష సందర్భంగా లక్ష్య సాధనలో వెనుకబడి ఉండటాన్ని ఉటంకిస్తూ, జిల్లా మొత్తం పాతిక లక్షల జనాభాలో 60 వేల మందికి పని కల్పించలేమా అని కలెక్టర్ ప్రశ్నించారు.వలసలను పూర్తిగా ఆపలేకపోవచ్చు కానీ కొంతమందికైనా పని కల్పించాలి కదా అని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వలసలు వెళుతున్న మంత్రాలయం, కోసిగి, కౌతాళం మండలాల్లో 60 శాతం మాత్రమే పనులు కల్పించడం ఏంటి అని కలెక్టర్ ఎంపిడిఓ లను నిలదీశారు. వలస పోవలసిన అవసరం లేదు. ఉన్న ఊళ్ళోనే పనులు కల్పిస్తాం అని కొంతమందికి అయినా భరోసా కల్పించండి అని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 30 నాటికి పెండింగ్ లో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణం పై సమీక్షలో భాగంగా డిసెంబర్ 15 వ తేదీ నాటికి 17 వేల ఇళ్లు పూర్తి కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో త్వరలో నిర్వహించనున్న కుల గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

తప్పుల తడక ఓటర్ల జాబితాను సరిచేయాలి

- ▶ఒకే ఇంటిలో పదికి పైగా ఓట్లు ఉన్నవి 12 వేలకు పైగా ఓట్లు
- ▶వైశ్యుల ఓట్లు 18 నుండి 20 శాతం తొలగింపు
- ▶తప్పుల తడకగానే ఓటరు జాబితా
- ▶ఓటరు జాబితా కరెక్టుగా ఉండేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నియోజకవర్గంలో ఓటర్ల జాబితా తప్పుల తడకగానే ఉందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం మౌర్య ఇన్‌లో ఓటర్ల జాబితా తప్పుల తడకపై ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.నియోజకవర్గంలోని ఓటరు జాబితాలో చాలా తప్పులు ఉన్నాయన్నారు. బి.ఎల్.ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ జాబితా సవరణ చేపట్టినప్పటికీ ఎలాంటి మార్పు కనిపించడం లేదన్నారు. కొత్తగా విడుదల చేసిన ఓటరు జాబితాను తమ బూత్ ఏజెంట్లు ఇంటింటికీ తిరిగి పరిశీలించారన్నారు.ఒకే ఇంటిపై పదికి పైగా ఓట్లు ఉన్నవి 12 వేలకు పైగానే ఓట్లు ఉన్నట్లు తేలిందన్నారు. చనిపోయిన వారి ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, షిఫ్ట్ అయిన ఓట్లు వేలాదిగా ఉన్నాయన్నారు. ఇక గత ఎన్నికల్లో ఓటు వేసిన వైశ్యుల్లో 20 శాతం మంది ఓట్లు తొలగించబడ్డాయన్నారు. అదే ఇళ్లలో నివసిస్తున్న వారి ఓట్లను ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు.వీటన్నింటినీ సరిచేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉందన్నారు. త్వరలో విడుదలయ్యే ఫైనల్ ఓటరు జాబితా కరెక్టుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.తప్పుల తడకగా ఉన్న ఓటరు జాబితాతో న్యాయంగా, నిజాయితీగా ఎన్నికలు జరిగే పరిస్థితి ఉండదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండటమేంటన్నారు. దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉన్న తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేస్తున్న తమకు ఆందోళనగా ఉందని ఇక స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేయాలంటే ముందుకు రాగలరా అన్నారు. చివరగా విడుదలయ్యే ఓటరు జాబితాలో సైతం కరెక్టుగా లేకుండా తప్పుల తడకగా ఉంటే తాము కోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ఎన్నికల కమిషన్ తప్పుల తడక ఓటరు జాబితాను సరిచేస్తుందని తాము ఆశిస్తున్నట్లు టి.జి భరత్ చెప్పారు.

హ్యాండ్ బాల్ విజేతలుగా కర్నూలు పశ్చిమగోదావరి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీలలో బాలుర విభాగంలో కర్నూలు బాలికల విభాగంలో పశ్చిమగోదావరి జిల్లా జట్లు విజేతలుగా నిలిచి ట్రోఫీలు కైవసం చేసుకున్నాయి. కర్నూలు జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక బీకాంప్ క్రీడా మైదానంలో రెండు రోజులపాటు జరుగుతున్న రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో భాగంగా బాలుర విభాగం ఫైనల్స్ పోటీలో కర్నూలు జట్టు విజయనగరంజిల్లా జట్టుపై 22-15 గోల్స్ ఆదిత్యతో గెలువగా బాలికల విభాగంలో పశ్చిమగోదావరి జిల్లా జట్టు ప్రకాశం జిల్లా జట్టు పై 7-1 గోల్స్ అధిక్యాతతో గెలిచాయి. కాగా బాలురు విభాగంలో నెల్లూరు జట్టు తృతీయ స్థానం కృష్ణా జట్టు చతుర్థి స్థానం సాధించగా బాలికల విభాగంలో గుంటూరు జట్టు తృతీయ స్థానం చిత్తూరు జట్టు చతుర్ద స్థానంలో నిలిచాయి. 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ హ్యాండ్ బాల్ అండర్ 19 విజేతలకు అతిథులు పతకాలు ట్రోఫీలను బహూకరించారు. స్థానిక బి.క్యాంప్ క్రీడా మైదానంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో రాష్ట్రస్కూల్ గేమ్స్ హ్యాండ్ బాల్ పోటీల పరిశీలకులు పి విజయకుమార్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ,హుస్సేన్ రాష్ట్ర రగ్బీ సంఘం కార్యదర్శి రామాంజనేయులు జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వాహక కార్యదర్శి జోసెఫ్ లక్ష్మయ్య జిల్లా పీ.ఈ.టీల సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు అడ్వైజర్ విజయకుమార్ ,ఫిజికల్ డైరెక్టర్లు చంద్రశేఖర్ పద్మలత తదితరులు విజేతలకు పతకాలు ట్రోఫీలు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ సహాయ కార్యదర్శులు శేఖర్, ఎం,ఎండి భాష, రాజశేఖర్, సిరాజ్ ,అస్లాం,శ్రీనివాసులు,నరసింహ, తదితర వ్యాయామఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సచివాలయాలు

విశాలాంధ్ర - చిప్పగిరి : గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం కోసమే గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నగర డోన గ్రామ సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాని గ్రామ సర్పంచ్ గారింటి మల్లమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సచివాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం హాజరై గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి తక్షణమే సమస్యలు పరిష్కారం కోసం గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు పైన గ్రామ ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ప్రభుత్వ పథకా లకు అర్హులైన వారిని గుర్తించి లబ్దిదారులకు అందించడమే ధ్యేయంగా గ్రామ సచివాలయ వ్యవస్థ పనిచేస్తుందన్నారు పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణ, చిప్పగిరి తాసిల్దార్ లక్ష్మీనారాయణ, మండల ఎంపీపీ జూటూరు హేమలత, మండల వైసీపీ కన్వీనర్ జూటూరు మారయ్య, సచివాలయ స్థల దాత ఎన్ టి రామలింగారెడ్డి, నాయకులు కోటిరెడ్డి, భీమ్ రెడ్డి, ఇంచార్జ్ యు ఆర్ డివో బాలన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - కోడుమూరు : ధర్మపురి శ్రీ మణికంఠ అయ్యప్పస్వామి నూతన ఆలయ నిర్మాణం కోసం కల్లూరు మండలం పెద్దపాడు గ్రామానికి చెందిన రెడ్డి గంగాధరరెడ్డి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు 50వేల విరాళాన్ని అందించారు. గురువారం పట్టణంలోని స్థానిక కర్నూలు రోడ్డులో నిర్మాణదశలో ఉన్న శ్రీమణికంఠ అయ్యప్పస్వామి ఆలయాన్ని గంగాధరరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు నగదు రూ.50వేలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు నలుబోలు భాస్కరరెడ్డి, చిట్టిబాబుస్వామిలు మాట్లాడుతూ ఆలయ నిర్మాణ విశిష్టత గురించి వివరించారు. కోడుమూరు - కర్నూలు రహదారిలో భారీస్థాయిలో నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు. అనంతరం భక్తిభావంతో తన వంతు బాధ్యతగా ఆలయ నిర్మాణం కొరకు రూ.50వేల నగదును విరాళంగా ఇచ్చిన దాత రెడ్డిగారి గంగాధర్ రెడ్డికి కమిటీ సభ్యులు పూలమాల,దుశ్శాలువ వేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీసభ్యులు జీతూరి రవికుమార్,జెకె కిరణ్,అడ్డుగల నాగేశ్వరరెడ్డి,కాటేగారి గోపి పులిమామిడి వెంకటేశ్వర్లు,మాదు గుండు రాఘవేంద్ర,సోమమోహన్ తదితరులు పాల్గొన్నారు.

హెూటల్, బేకరీ వర్కర్స్ యూనియన్ వార్షికోత్సవ కరపత్రం విడుదల

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం నందు శుక్రవారం హెూటల్ అండ్ బేకరీ వర్కర్స్ యూనియన్ కరపత్రాలను ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్,హెూటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజనేయులు పురుషోత్తం,రంగనాయకులు,ఆనందు,భాష,మధు, రామకృష్ణ, గురువయ్య, మద్దిలేటిలు విడుదల చేశారు.ఈ సందర్భంగా మునెప్ప మాట్లాడుతూ 2019 నవంబర్ 19 తారీన హెూటల్ అండ్ బేకరీ వర్కర్స్ యూనియన్ ఆవిర్భవించిందన్నారు.నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా యూనియన్ నాలుగో వార్షికోత్సవం జరుపుకోనుందని మునెప్ప చెప్పారు. జిల్లా పరిషత్ నుండి ఎస్టీయూ భవనం వరకు వందలాది మందితో ర్యాలీ జరుగుతుందని,అనంతరం వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు జరుగుతాయని తెలిపారు.నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతం చేసుకుంటూ చాలా బలమైన సంఘంగా ఏర్పటు చేయాలని, జిల్లా వ్యాప్తంగా కమిటీలు వేసి జిల్లాలో విస్తరించేందుకు కృషి చేయాలన్నారు. హెూటల్, బేకరీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, 11 రకాల లేబర్ కార్మిక పథకాలు వర్తింప చేయాలన్నారు. కార్మికులు రోజుకు 12గంటలు పనిచేస్తుంటారని, హెూటల్ యజమాన్యులు పనికి తగ్గ వేతనం ఇవ్వడంలో లేదన్నారు.

కర్నూలు పట్టణ వాసులకు చేరువలో రిలయన్స్ ట్రెండ్స్

విశాలాంధ్ర - కర్నూలు : భారత దేశంలో అతి పెద్ద వేగముగా వృద్ధి చెందుతున్న అప్పారెల్, ఫుట్వేర్ యాక్ససరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ కర్నూలు బీ క్యాంపు ,కర్నూలు జిల్లాలోని ప్రాంతంలో తమ నాల్గవ నూతన స్టోర్ ని ప్రారంభించింది. 11770 అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత ,ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది.ఈ స్టోర్ కర్నూలు ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా,అందుబాటైన ధరలో ,తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉంది. ఈ పట్టణానికి చెందిన కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్,మేన్స్ వేర్,కిడ్స్ వేర్,ఫ్యాషన్ యాక్ససరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక మరియు గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడవచ్చు ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రూ.3999 షాపింగ్ చేస్తే రూ.249కి ఆకర్షనీయమైన బహుమతి పొందవచ్చు అంతే కాదు రూ.3999 కొనుగోలు పై వినియోగదారులు రూ.2000 విలువగల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారనీ స్టోర్ ప్రతినిది తెలిపారు.

పాఠశాలల్లో ఫిట్ ఇండియా వారోత్సవాలు జరపాలి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : అన్ని పాఠశాలల్లో నవంబర్ 20 నుండి 25 వరకు క్విట్ ఇండియా వారోత్సవాలు జరపాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానోపా ధ్యాయుల ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 20న స్పోర్ట్స్ డే 21న క్విజ్, వ్యాస రచన పోస్టర్ తయారీ పోటీలు. 22న స్వదేశీ ఆటలు, 23న మొబైల్ ఫిట్నెస్ అసెస్మెంట్.24న యోగా ధ్యానం.25న పేరెంట్స్,టీచర్స్ విద్యార్థుల సమ్మేళనం, ఫిట్నెస్ ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు.ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు తప్పనిసరిగా జరపాలని డీఈవో విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ షాక్ సర్క్యూట్ తో వంట నిర్వహకులకు అస్వస్థత

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యుత్ షాక్ సర్క్యూట్ కు గురైన నలుగురు వంట నిర్వాహకులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థకు గురైన మహిళలను పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వంటశాలలో గ్రైండర్ చాలా సంవత్సరాల నుండి పాతబడిపోయి, విద్యుత్ కనెక్షన్ వైర్లు సరిగ్గా పనిచేయడం లేదని పలుమార్లు పాఠశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకుపోయిన కూడా,తనకు ఏమీ పట్టనట్లు వ్యవహరించారని ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం కారణంగానే ఈ సంఘటన చోటుచేసుకుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

21న వైసీపీ సోషల్ మీడియా సమావేశం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : ఈ నెల 21న జిల్లా వైయస్ఆర్ సిపి సోషల్ మీడియా సభ్యుల సమావేశం నిర్వహిస్తున్నట్లు వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు,నగర మేయర్ బి.వై.రామయ్య తెలిపారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే మంగళవారం బళ్ళారి చౌరస్తాలోని సూరజ్ గ్రాండ్ నందు ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగుతుందని, ముఖ్యఅతిథిగా రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ సజ్జల భార్గవ్ హాజరవ్వుతారని పేర్కొన్నారు. జిల్లాలోని వైయస్ఆర్‌సిపి సోషల్ మీడియా సభ్యులంతా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ఎం.ఇంద్రసేన రెడ్డి, కో కన్వీనర్లు గిరిప్రసాద్, మధుశేఖర్, అవిన్, కార్పొరేటర్ లక్ష్మీకాంత రెడ్డి, నాయకులు కటారి సురేష్, బ్రహ్మానంద రెడ్డి, వెంకటసాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెదురుమదురు ఘటనలు మినహా

పోలింగ్ ప్రశాంతం

మధ్యప్రదేశ్‌లో 71 శాతం, చత్తీస్‌గఢ్‌లో 68 శాతం పోలింగ్

న్యూఢిల్లీ: మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలు చెదురు మదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. మధ్యప్రదేశ్‌లో 230 అసెంబ్లీ నియోజకవర్గాలకు, చత్తీస్ గఢ్‌లో 70 స్థానాలకు శుక్రవారం పోలింగ్ జరిగింది. మధ్యప్రదేశ్‌లో 71.16 శాతం, చత్తీస్‌గఢ్‌లో 68.15 శాతం పోలింగ్ నమోదైంది. మధ్యప్రదేశ్‌లో సాయంత్రం 6గంటల వరకు, చత్తీస్‌గఢ్‌లో ఐదు గంటల వరకు ఓటింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. చత్తీస్‌గఢ్‌లో తుది దశ పోరులో 958 మంది పోటీచేయగా వీరిలో సీఎం భూపేశ్ బాఘెల్, ఉపముఖ్యమంత్రి సింగ్ డియో, ఎనిమిది మంది మంత్రులు, నలుగురు ఎంపీలు ఉన్నారు. మధ్యప్రదేశ్‌లో ఒకే దశలో ఎన్నికలు జరుగగా 2,583 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం 5,60,60,925 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. రెండు రాష్ట్రాల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య ప్రధానంగా పోటీ జరిగింది. రెండు వర్గాల మధ్య ఘర్షణలతో అనేకచోట్ల హింసాత్మక వాతావరణం నెలకొంది.

ఎన్నికల వేళ హింస

మధ్యప్రదేశ్‌లోని రాజ్‌నగర్ నియోజకవర్గంలో రెండు వర్గాల మధ్య ఘర్షణలో కాంగ్రెస్ అభ్యర్థి అనుచరుడు మృతి చెందాడు. ఇండోర్ జిల్లా ఘర్షణలో ఐదుగురు, మొరేనా జిల్లా దిమానీ నియోజకవర్గంలో ఇద్దరు గాయపడ్డారు. రాజ్ నగర్‌లో ఇద్దరు నాయకుల అనుచరుల మధ్య ఘర్షణలో సల్మాన్ అనే వ్యక్తి మృతి చెందారు. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసిన విక్రమ్‌సింగ్ అలియాస్ నటీరాజా స్పందిస్తూ బీజేపీ కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగానే గొడవ సృష్టించి సల్మాన్‌ను చంపారన్నారు. ఇది కుట్రని, దీనిపై విచారణ చేయాలని బీజేపీ అభ్యర్థి అరవింద్ పటేరియా ఎదురుదాడికి దిగారు. అత్యంత సున్నితమైన మొరేనా జిల్లా సుమవాలీ నియోజకవర్గంలో పోలింగ్ శాంతియుతంగా జరిగేందుకు సహకరించాలని, బీజేపీ అభ్యర్థి అందల్‌సింగ్ కన్సానా, కాంగ్రెస్ అభ్యర్థి అజబ్ సింగ్ కుశ్వాహ, బీఎస్పీ అభ్యర్థి కుల్దీప్ సింగ్ సికర్వార్‌లకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ముగ్గురు అభ్యర్థులను ముందే పిలిచి మాట్లాడామని, సహకరిస్తామని వారు హామీ ఇచ్చారని మొరేనా ఎస్పీ శైలేంద్రసింగ్ చెప్పారు. ఓటర్లను పోలింగ్ కేంద్రానికి వెళ్లకుండా ఆపేందుకు మిర్ధాన్ గ్రామంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని, అందులో ఇద్దరు గాయపడ్డారని ఎస్పీ తెలిపారు. పోలీసు కాల్పులు జరిగినట్లు, కొందరికి బుల్లెట్ గాయాలైనట్లు దుష్ప్రచారం జరిగిందన్నారు. ప్రత్యర్థుల రాళ్ల దాడిలో జబువా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా.విక్రాంత్ భూరియా భద్రతా సిబ్బంది గాయపడ్డారు. అటు చత్తీస్‌గఢ్‌లోనూ హింస జరిగింది. నక్సల్ దాడిలో ఐటీబీపీ జవాన్ మరణించారు. క్యూలైన్‌లో ఉన్న మహిళ కుప్పకూలిపోగా మరో వ్యక్తి ఏనుగు దాడిలో ప్రాణాలు కోల్పోయారు. గారియాబంద్ జిల్లాలో బడే గోబ్రా గ్రామం వద్ద జరిగిన పేలుడు ఐటీబీపీ హెడ్ కానిస్టేబుల్ జోగిందర్ సింగ్ అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఓటింగ్ తర్వాత పోలింగ్ బృందాన్ని భద్రతా సిబ్బంది తరలించే క్రమంలో ఈ ఘటన జరిగినట్లు సీనియర్ పోలీసు అధికారి చెప్పారు. మిగతా బృందం క్షేమంగా మెయిన్‌పూర్ పోలీసుస్టేషన్‌కు చేరుకున్నదన్నారు. బాలాడా బజార్-భతాపారా జిల్లాలోని కాస్‌డోల్ నియోజవకర్గంలోని బూత్ వద్ద క్యూలో ఉన్న మహిళ ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలు వదిలారు. ఆమె మరణానికిగల కారణాలు తెలియలేదు. ఈ ఘటనను రిటర్నింగ్ అధికారి భూపేంద్ర అగర్వాల్ ధ్రువీకరించారు. మృతురాలిని సహోదరా బాయి నిషాద్(58)గా గుర్తించామన్నారు. క్యూలో ఉన్న ఆమె స్పృహ కోల్పోవడంతో కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌కు తీసుకెళితే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారన్నారు. కొరియా అటవీ ప్రాంతంలోని మాన్‌గోవా గ్రామం సమీపంలో జరిగిన ఏనుగు దాడిలో ఓటేసేందుకు వెళ్లే ఉమేంద్ర సింగ్ (25) చనిపోయినట్లు అటవీ అధికారి ఒకరు తెలిపారు.

ఓటేసిన ప్రముఖులు

చత్తీస్‌గఢ్ సీఎం బాఘెల్ పటన్ దుర్గ్ జిల్లాలోని కురుద్దీ గ్రామంలోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ఆయన సతీమణితో కలిసి సివిల్ లైన్స్ రాయ్‌పూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపముఖ్యమంత్రి సింగ్ డియో అంబికాపూర్‌లో, మంత్రులు రవీంద్ర చౌబే (సజా సీట్), అనిలా భేడియా (డొండిలాహరా), అమర్‌జీత్ భగత్ (సీతాపూర్), జైసింగ్ అగర్వాల్ (కోర్బా), స్పీకర్ చరణ్‌దాస్ మహంత్ (శక్తి)లో ఓటేశారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన ఓటు హక్కును సిహోరేలో వినియోగించుకోగా ఛింద్వారాలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కమల్‌నాథ్ ఓటేశారు. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, బీజేపీ ప్రధాన కార్యదర్శి కైలాశ్ విజయవర్గీయ, రాష్ట్ర హోంమంత్రి నరోత్తమ్ మిశ్రా, క్రీడా మంత్రి యశోధర రాజే సింధియా, రాష్ట్ర సీఈవో అనుపమ్ రాజన్, కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ తనయుడు, మాజీ మంత్రి జైవర్ధన్ సింగ్ తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎన్నికలను బహిష్కరించిన ఛింద్వారా ప్రజలు

స్థానిక నాయకుడికి మరొక స్థానం నుంచి టికెట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ నిరాకరించడానికి నిరసనగా మధ్యప్రదేశ్, ఛింద్వారా అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు. షాపూర్‌కు చెందిన నీరజ్ బంటీ పటేల్‌కు చౌరాయి స్థానం నుంచి టికెట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ అంగీకరించకపోవడంతో పోలింగ్‌ను బహిష్కరించాలని నిర్ణయించినట్లు స్థానికుడు దౌలత్ సింగ్ తెలిపారు. చౌరాయి స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పటేల్ పోటీ చేసినట్లు చెప్పారు. కోట్వర్ గోపాల్ తప్ప గ్రామంలోని 1,063 మందిలో ఎవరూ ఓటు వేయలేదని ఎన్నికల అధికారి రమేశ్ గాడ్జే వెల్లడించారు. ఇది కమల్‌నాథ్ సొంత నియోజవర్గం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

హాట్‌కేకుల్లా టీ 20 క్రికెట్ టికెట్లు

ఎగబడిన క్రీడాభిమానులు

విశాలాంధ్ర- పీఎం పాలేం (విశాఖ): భారత్-ఆస్ట్రేలియా మధ్య విశాఖ వేదికగా ఈ నెల 23వ తేదీన జరగనున్న టీ 20 మ్యాచ్‌కు ఆఫ్ లైన్ టికెట్ల విక్రయం శుక్రవారం భారీ పోలీస్ భద్రత మధ్య ప్రారంభమైంది. 23న పీఎంపాలెంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఆన్‌లైన్ టికెట్ల విక్రయం పూర్తి కాగా, శుక్రవారం ఆఫ్‌లైన్‌లో టికెట్లు అమ్మకాలు సాగించారు. టికెట్ల కోసం కౌంటర్ల వద్ద యువత ఎగబడ్డారు. మధుర వాడలోని క్రికెట్ స్టేడియంతో పాటు వన్‌టౌన్‌లోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం, గాజువాకలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో టికెట్ల విక్రయం సాగింది. రూ.600, 1,500, 2,000, 3,000, 5,000 టికెట్లు అందుబాటులో ఉంచారు. టికెట్లు కొనుగోలు చేసేందుకు పెద్దఎత్తున యువత అక్కడికి చేరుకున్నారు. దీంతో సందడి వాతావరణం నెలకొంది. త్వరితగతిన టికెట్లు దక్కించుకునేందుకు కొందరు యువకులు గురువారం రాత్రి స్టేడియాల వద్దే నిద్రపోయారు. మహిళలు సైతం శుక్రవారం వేకువజాము నుంచే క్యూలైన్లకు చేరుకొని టికెట్ల కోసం పోటీపడ్డారు. ఇప్పటికే ప్రపంచ కప్ క్రికెట్ ఫీవర్ నెలకొన్న నేపథ్యంలో ఆస్ట్రేలియాతో వరల్డ్ కప్‌లో ఆదివారం భారత్ విజయం ఖాయమని భారీ బెట్టింగులు కాస్తున్న క్రికెట్ అభిమానులు, విశాఖ వేదికగా జరగనున్న టీ 20 మ్యాచ్ వీక్షణ కోసం అదేస్థాయిలో పోటీ పడుతున్నారు.

ప్రపంచ కప్‌కు ముందు 'సూర్యకిరణ్' ఎయిర్‌షో

అహ్మదాబాద్: ప్రపంచ కప్ ఫైనల్స్‌కు ముందు ఐఏఎఫ్ సూర్యకిరణ్ బృందం ఎయిర్‌షో ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతోంది. క్రికెట్ ప్రపంచ కప్ తుది పోరు ఆస్ట్రేలియా, భారత్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలో గుజరాత్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో ఎయిర్‌షో నిర్వహణ అంచనాలను మరింత పెంచుతోంది. ఎయిర్‌షో కోసం శుక్ర, శనివారాలలో రిహార్సెల్స్ జరుగుతాయని గుజరాత్ రక్షణ పీఆర్ఓ ప్రకటించింది. శనివారం ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. సూర్య కిరణ్ ఎయిరోబాటిక్ బృందం పది నిమిషాల పాటు నరేంద్రమోదీ మైదానంలో వైమానిక ప్రదర్శన ద్వారా ప్రక్షేకులను అలరించనున్నట్లు ప్రకటన పేర్కొంది. సూర్యకిరణ్ ఎయిరోబాటిక్ బృందంలో మొత్తం తొమ్మిది విమానాలు ఉంటాయి. విక్టరీ ఫార్మేషన్, బ్యారల్ రోల్‌తో పాటు అనేక ఆకారాలను సృష్టించడం ద్వారా అద్భుత వైమానిక ప్రదర్శనను ఈ బృందం ఇవ్వనుంది. సూర్యకిరణ్ బృందాన్ని ఐఏఎఫ్‌కు రాయబారులుగా వ్యవహరిస్తారు. కర్నాటక, బీదర్‌కు చెందిన ఈ బృందంలోని తొమ్మిది హాక్ ఎంకే 132 విమానాల విన్యాసాలు అబ్బురపర్చబోతున్నాయి.

త్వరలో 'జొరావర్' పరీక్షలు

హిమాలయాల్లో పహారాకు యుద్ధట్యాంకర్లు సిద్ధం

చండీగఢ్: హిమాలయ సరిహద్దు ప్రాంతాల్లో మోహరింపునకు దేశీయ పరిజ్ఞానంతో తయారైన తేలికపాటి యుద్ధ ట్యాంక్ 'జొరావర్' సిద్ధమవుతోంది. ఇదే క్రమంలో ఈ ట్యాంకును పరీక్షించనున్నారు. ఈనెలాఖరులోగా దీనిని పరీక్షించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. 25 టన్నుల జొరావర్ ట్యాంక్ నీటిలో, అధిక ఎత్తులో ప్రయాణించగలదు. వాయు మార్గంలో దీనిని రావాణా చేయొచ్చు. డీఆర్‌డీఓ, ఎల్ అండ్ టీ కలిసి డిజైన్ చేసిన ఈ యుద్ధ ట్యాంకులో కృత్రిమ మేధస్సు ఆధారిత రక్షణ వ్యవస్థ కూడా ఉంది. భారత సైన్యం కోసం జొరావర్ రూపుదిద్దుకుంది. 2020 మేలో చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ)తో ఘర్షణ క్రమంలో లధక్‌లో వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి తేలికపాటి ట్యాంకులు వినియోగించాలని తొలుత భావించారు. పీఎల్ఏ 30-33 టన్ జెట్‌టీక్యూ 105/టైప్ 15 తేలికపాటి ట్యాంకర్లు ఇందుకు అనుకూలంగా ఉంటాయని భావించారు. ఏడు తేలికపాటి ట్యాంక్ రెజిమెంట్లను సైన్యంలో ప్రవేశపెట్టాలన్న లక్ష్యం ఉంది. చైనాకు చెందిన తేలికపాటి ట్యాంకులకు మూడువేల రేంజ్‌గల 105 ఎంఎం తుపాకీ అమరివుంటుంది.

'జగన్మోహనం-అభివృద్ధిపథంలో ఆంధ్రప్రదేశ్'

పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి ధర్మాన

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: 'జగన్మోహనం-అభివృద్ధిపథంలో ఆంధ్రప్రదేశ్' అనే పుస్తకాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మైండ్ పవర్ లో ప్రపంచ రికార్డు గ్రహీత డా.తాటికొండ వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ రచయిత విజయార్కెలు ఈ పుస్తకాన్ని రచించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రతిభా విశేషాలను, చాతుర్యాన్ని, ఆలోచనా ధోరణిని, పరిపాలనా తీరును, వ్యక్తిత్వం, పట్టుదల తదితర అన్ని విషయాలను ఎంతో కూలంకషంగా అధ్యయనం చేయడమే కాకుండా ఆ విషయాలను సరళంగా అందరికీ అర్థమయ్యే విధంగా అంశాల వారీగా గ్రంథస్థం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఏ రంగంలోనైనా సమర్థంగా పనిచేసే వ్యక్తులను చూడటం సామాన్యమైన విషయమని, అయితే అలా చూసిన విషయాలను గ్రంథస్తం చేసి ఇతరులు చదివి ఆ విషయాలను అర్థం చేసుకునే విధంగా అవకాశం కల్పించడం అనేది ఒక గొప్ప ప్రయత్నమన్నారు. ఈ దిశలో 75 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం పరిపాలనలో అనేక కొత్త ఒరవడులను, విధానాలను రాజ్యాంగబద్ధంగా అమలు చేస్తున్న ఒక ముఖ్యమంత్రి గురించి ప్రస్తుత, భావి తరాలు తెలుసుకునేందుకు రచించిన ఈ పుస్తకం ఎంతో దోహపడుతుందన్నారు.

నూహ్‌లో మళ్లీ ఉద్రిక్తత

పిల్లల రాళ్లదాడిలో 8 మంది మహిళలకు గాయాలు

చండీగఢ్: హరియాణాలోని నూహ్‌లో మళ్లీ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పిల్లలు జరిపిన రాళ్ల దాడుల్లో ఎనిమిది మంది మహిళలు గాయపడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత జులైలో నూహ్‌లో రెండు వర్గాల మధ్య ఘర్షలు జరిగిన తర్వాత తాజా ఘటన ఆందోళన కలిగిస్తోంది. ఎనిమిది మంది మహిళలు వెళ్తుండగా పిల్లలు వారిపై రాళ్లతో దాడి చేశారనీ, ఈ ఘటన గురువారం రాత్రి 8:20 సమయంలో జరిగిందని నూహ్ ఎస్పీ నరేంద్ర బిజర్నియా తెలిపారు. నిందితులను ఇప్పటికే గుర్తించామనీ, ఈ ఘటన సాకుగా ఆందోళనలు చెలరేగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం పరిస్థితులు అదుపులోనే ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది జులై 31న నూహ్ జిల్లాలో రెండు వర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. విశ్వ హిందూ పరిషత్ యాత్ర చేపట్టిన నేపథ్యంలో అల్లరిమూకలు రాళ్లు విసిరారు. దీంతో భారీ స్థాయిలో ఆందోళనలు జరిగాయి. ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నిరసనలు పక్కనే ఉన్న గురుగ్రామ్, ఢిల్లీ ప్రాంతాలకు వ్యాపించాయి.

సబ్ రిజిస్ట్రార్ నివాసంలో ఏసీబీ సోదాలు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న సింగ్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. గతంలో అనేక ఆరోపణలు ఎదుర్కొంటూ కార్యాలయంలో మద్యం సేవిస్తూ వార్తల్లోకెక్కిన ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ సింగ్ గొల్లపూడిలో నివాసం ఉంటుండగా శుక్రవారం ఉదయం నుండి ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌమ్య లత అధ్వర్యంలో అతని నివాసంలో సోదాలు నిర్వహిస్తున్నారు. అయితే పూర్తి వివరాలు సోదాలు పూర్తయిన తర్వాత మాత్రమే వెల్లడిస్తామని తెలిపారు.

కశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

ఆరుగురు ఉగ్రవాదుల హతం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్లో భద్రతా దళాలకు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతిచెందిన వారిని లష్కరేతోయిబా ఉగ్రసంస్థకు చెందినవారిగా అధికారులు గుర్తించారు. కశ్మీర్లోని కుల్గాం జిల్లాలో శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం.. జమ్ముకశ్మీర్ కుల్గాం జిల్లా నెహామా ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కారన్న సమాచారం భద్రతా బలగాలకు గురువారం అందింది. దీంతో పోలీసులు, సీఆర్పీఎఫ్, ఆర్మీకి చెందిన 34 రాష్ట్రీయ, రైఫిల్స్ బృందాలు, 9 పారామిలటరీ బృందాలు ఉగ్రవాదులు ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో తనిఖీలు జరుపుతున్న భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో గాలింపు కాస్తా ఎన్‌కౌంటర్‌గా మారింది. గురువారం రెండువైపుల నుంచి పెద్ద ఎత్తున కాల్పులు జరిగాయి. రాత్రి వేళ కాల్పులకు విరామం ఇచ్చిన భద్రతా సిబ్బంది... ఆ ప్రాంతం నుంచి ఉగ్రవాదులు తప్పించుకోపోకుండా పహారా కాశారు. అయితే శుక్రవారం ఉదయం ఓ ఇంట్లో నుంచి ముష్కరులు భద్రతా సిబ్బం దిపై కాల్పులు జరిపారు. వారి కాల్పులకు భద్రతా బలగాలు దీటుగా స్పందించాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు ఉగ్రవాదులు హతమైనట్లుగా అధికారులు ధ్రువీకరించారు. కాల్పుల్లో చనిపోయిన ఐదుగురు లష్క రేతోయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన వారని గుర్తించారు. 'కుల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారన్న సమాచారం ఇంటెలిజెన్స్ విభాగం నుంచి మా భద్రతా బలగాలకు అందింది. సెర్చ్ ఆపరేషన్ జరుగుతున్న సమయంలో ఓ ఇంటి నుంచి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. వారిపై మా భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు హతమయ్యారు' అని కశ్మీర్ ఐజీపీ విధి కుమార్ బిర్ది వెల్లడించారు. డ్రోన్ల ద్వార ఐదుగురు ఉగ్రవాదుల మృతదేహాలను గుర్తిం చామని... వాటిని వెలికితీసి ఆ ప్రాంతాన్ని శానిటైజ్ చేస్తున్నామని ఓ సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. అయితే ఉగ్రవాదుల ఏరివేత ఇంకా కొనసాగుతోందని అధికారులు చెప్పారు.

నంద్యాల మహిళా మహాసభ దృశ్యమాలిక

ప్రదర్శన అగ్రభాగాన జయలక్ష్మి, దుర్గాభవాని, సంధ్య, వనజ, విమల తదితరులు

బహిరంగ సభలో మాట్లాడుతున్న ముప్పాళ్ల. వేదికపై పెంచలయ్య, బషీరున్నీసా, సంధ్య, జయలక్ష్మి, వనజ, దుర్గాభవాని, విమల, రాణి, రామాంజనేయులు, గిడ్డయ్య తదితరులు

మహిళా వలంటీర్ల కవాతు

PRINTED & PUBLISHED BY EDUPUGANTI NAGESHWARA RAO, On Behalf of VISALAANDHRA VIGANANA SAMITI, PRINTED AT AMODA PUBLICATIONS PVT. LTD, AMODA PRESS, Andhra Jyothi Buildings, S.No: 1/1 & 1/2, Near Indus High School,Gooty Road, Pandipadu Grama Panchayati, KURNOOL, ANDHRA PRADESH, PUBLISHED AT VISALAANDHRA VIGNANA SAMITI, C.R.BHAVAN, SAPTAGIRINAGAR, KURNOOL, ANDHRA PRADESH. EDITOR : R.V. RAMARAO. RNI NO:APTEL/2013/54446. Postal: Regd. No.VJA: VJ/042/2021-23, Phones : 08518-255522,255555, Fax No. 277721, E-Mail : visknl@ yahoo.com

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 18,నవంబర్ 2023

మహిళా సమాఖ్య 15వ మహాసభలకు పయనం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : నంద్యాల జిల్లా కేంద్రంగా ఈనెల 17,18,19 వ తేదీల్లో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సమాఖ్య 15వ మహాసభలకు అనంతపురం జిల్లా మహిళా సమాఖ్య నేతలు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్ళారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ నుండి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, గౌరవాధ్యక్షురాలు కమ్మక్కనగర కార్యదర్శి ఖుర్షీద,అధ్యక్షురాలు జానకి,సహాయ కార్యదర్శి యశోధ, లక్ష్మీదేవి నేతృత్వంలో 3 వందల మంది సమాఖ్య శ్రేణులు మహాసభలకు వెళ్ళారు.మహా సభల నేపధ్యంలో 17 న సాయంత్రం 5 వేల మంది మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు పద్మావతి తెలిపారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందని 18,19 వ తేదీల్లో సమాఖ్య ప్రతినిధుల మహాసభలో అనంతపురం జిల్లా నుండి 30 మంది ప్రతినిధులు పాల్గొంటు న్నట్లు తెలిపారు. నంద్యాల మహా సభలకు మహిళా సమాఖ్య శ్రేణులు వెళ్లేందుకు సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శులు రమణ, అల్లీపీర,నాయకులు రజాక్, రాజు,శ్రీనివాసులు సహకరించారు.

గుడి కట్ల సంబంరాల పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: అనంతపురం పట్టణంలోని ఈనెల 19వ తేదీన కురు బ గుడికట్ల సంబరాలు జిల్లా కురుబ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం తెలిసిన విషయమే. అందులో భాగంగా శుక్రవారం మండలంలోని బొమ్మనహాల్, కృష్ణాపురం, శ్రీధర్ ఘట్ట, గోనెహాళ్, గోవిందవాడ గ్రామాల్లోని కురుబ సోదరులను గుడిగట్ల సంప్రదాయాలను విజయవంతం చేయాలని శు క్రవారం మండల కురుబ సంఘం అధ్యక్షులు పరమేశ్వర ఆధ్వర్యంలో కురబ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం గుడి కట్ల సంబరాలు పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో కురుబ సంఘం నాయకులు మాట్లాడుతూ గుడి కట్ల సంబరానికి ప్రతి కురుబ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి వందలాది మంది కు రబలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కురబ సంఘం నాయకులు బసవరాజు, మల్లన్న, లేపాక్షి, శ్రీనివాసులు, ఉద్దేహళ్ నాగరాజు, భీమ, ముత్తన్న, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గుడికట్ల సంబరాలకు తరలిరండి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటకలో ఉండేటటువంటి ప్రతి ఒక్క కురుబళ్ళకు రేపు అనగా 19/11/2023 ఆదివారం అనంతపు రంలో జరగబోయేటటువంటి గుడికట్ల సంబరాలకు దాదాపు 200 నుండి 250 వరకు మన కురుబ దేవుళ్ళు ఒకే చోట కలవడం జరుగుతుందని రాయ దుర్గ తాలూకా అధ్యక్షులు కనకదాస్ హెల్పింగ్ ఫౌండేషన్ కందర్ తిప్పే స్వామి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అందరి అదృష్టమని కావున ఈ అదృష్ట మైనటువంటి గుడికట్ల సంబరాల్లో అందరూ కూడా భాగవహించాలని, కురుబలందరు కూడా ఐక్యమత్తంగా కలవాలని, కలిసి అందరూ కూడా ఈఒక్క కార్యక్రమాన్ని జయప్రద చేయాలని ఆయన కోరారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర-రాప్తాడు: టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో నిరుపేదల నిండుతాయని జీవితాల్లో వెలుగులు నింపుతాయని మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా అన్నారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జగన్ నాలుగేళ్ళ పాలనలో గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. అనంతరం ప్రజలకు కలిగే లబ్దిని వివరించి అందుకు సంబంధించిన బాండ్లను పంపిణీ చేశారు. కార్యదర్శి ఎర్రగుంట నారాయణస్వామి, పంపు ఇంద్ర, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీపీకి ఘన సన్మానాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన వెలిగొండ నరసింహులను వివిధ శాఖ అధికారులు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు తదితరులు ఘనంగా సన్మానించారు. శు క్రవారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో నరసింహులను ఉరవకొండ తాసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో అమృతరాజు, విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బంది, వివిధ వాణిజ్య సంస్థలకు చెందిన వ్యక్తులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

శుభకార్యాక్రమానికి హాజరైన దండు శ్రీనివాసులు

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండలం నాగులగుడ్డం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుదాసరి గంగాధర్ తమ్ముడు దాసరి వెంకటరమణ కుమార్తె మంతం కార్యక్రమానికి హాజరైన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప,శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, బెస్త సాధికారత పార్లమెంట్ అధ్యక్షులు బెస్త అమర్ నాథ్, దండు ప్రకాష్,రంగస్వామి,గ్రామకమీటి అధ్యక్షులు జింకలవెంకట రమణ, నరసింహనాయక్,శివ,మాజీ డీలర్లు ప్రసాద్,శీనానాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారుతున్న చేనేతల తలరాతలు మారలేదు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలో వెంకటే శ్వర కళ్యాణమండపం నందు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఏఐటీయుసి అనుబంధం జిల్లా కార్య దర్శి వెంకటనారాయణ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంకి ముఖ్య అతిథిగా ఏఐటీయుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ చేనేతల తలరాతలు మారలేదని నేతన్న నేస్తం అందరికీ అందించాలని, ప్రతి చేనేత కార్మికుడికి వడ్డీ లేని రుణం 10 లక్షల సౌకర్యం కల్పించి చేనేతలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఒకనాడు చేనేతలంటే పెద్ద ఎత్తున విలువ ఉండేదని నేడు చేనేతలకు భరోసా లేని బతుకు అయిందని రోజురోజుకు చేనేతల ఆత్మహత్యలు పెరిగి పోతున్నాయని, జిల్లాలో వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ పెద్దదని అయితే ఈ చేనేత వ్యవస్థను ప్రభు త్వాలు పాలకులు విస్మరించాయని ఆవేదన వ్యక్తం చేశారు చేనేతల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతు న్నాయని అప్పుల ఊబిలో చిక్కుకున్న చేనేతలను అదుకొనే నాథుడే లేరా అంటూ ప్రశ్నించారు. ప్రభు త్వాలు ఎన్నికలప్పుడు మాత్రమే చేనేతలపైన హామీలు గుప్పిస్తూ అధికారంలోకి వచ్చిన తర్వాత గాలికి వదిలేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, వ్యవసా య కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, చేనేత కార్మిక సంఘం నాయకులు చాంద్ భాషా, అంజనేయులు తిమ్మయ్య, అల్లా బకాష్ పాల్గొన్నారు.

నిరసన దీక్ష వాల్ పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని సజ్జలదిన్నె గ్రామంలో శుక్రవారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య విజయవాడలో జరిగే నిరసన దీక్షకు సంబంధించిన వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కృష్ణా జలాల పునఃపంపిణీ పై గెజిట్ నోటిఫికేషన్ రద్దు, కరువు నివారణ సహాయక చర్యలు,ఆంధ్రప్రదేశ్ భవిత కోసం ఈనెల 20, 21వ తేదీలలో విజయవా డలో సిపిఐ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే 30 గంటలు నిరసన దీక్షలో ప్రతి సిపిఐ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణరెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి వి.టి. రామాంజినే యులు, వడ్ల భాణాల కృష్ణమాచారి, ఎర్రప్ప, లక్ష్మీనారాయణ, వెంకటయ్య కార్మికులు సురేష్, రామాంజి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'గడపగడపకు మన ప్రభుత్వం'

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని వైస్సార్సీపీ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామం సచివాలయం-2లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి లబ్ధిదారులు లబ్ధి పొందినట్లు తయారుచేసిన బుక్లెట్లను ఆయన అందజేశారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా? ఇంకా ఏమైనా కావాలా అని అడుగుతూ ముందుకు సాగారు. స్థానిక సమస్యలను కొందరు గ్రామస్తులు విశ్వేశ్వరరెడ్డి దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు చాలా వరకు పరిష్కారం అవుతున్నాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు ఏవి చేపట్టలేదని కేవలం దోచుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలన్నీ లబ్ధిదారులకు నేరుగా చేరాలన్న లక్ష్యంతోనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పాలన చేస్తోందని చెప్పారు. ప్రజలు మళ్లీ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమావత్ దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఉస్మాన్, వెంకటరెడ్డి, ఎంపీడీఓ విజయ లలిత, సెక్రటరీ శ్రీదర్, ఎంఎల్ఓ తేజేశ్వర్‌రెడ్డి, కొనకొండ్ల నాయకులు దాసరి గోవిందు, చాకలి సంజప్పా, తో పాటు వైసీపీకి చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఉరవకొండ ఎంపీపీ నరసింహులు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారా నికి తన వంతు కృషి చేస్తానని ఉరవకొండ మండల ప్రజా పరిషత్ నూతన అధ్యక్షులు వెలిగొండ నరసింహులు అన్నారు. శుక్రవారం ఎంపీపీ చాంబర్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనకు ఎంపీపీ పదవి రావడానికి కృషిచేసిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవా దాలు తెలియజేశారు. గతంలో చేనేత వర్గానికి చెందిన వారికి మరియు ప్రస్తుతం బోయ సామాజిక వర్గానికి చెందిన వారికి ఎంపీపీ పదవిని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి కేటాయించారని పేర్కొన్నారు. ఉరవకొండ మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. గురువారం రోజు ఉరవకొండలో జరిగిన ఎంపీపీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి ఎంపీ తలారి రంగయ్య, జడ్పీ చైర్మన్ గిరిజమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్యకు, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ లిఖిత, పామిడి వీరాంజనేయులు, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్నకు ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీలు పార్టీ నాయకులు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు తేజ నాథ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, పార్టీ నాయకులు ఎర్రి స్వామి రెడ్డి,ధనుంజయ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమం

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని ముత్తుకూరు,గుణే మోరబా గల్ గ్రామపంచాయతీ లోని గ్రామాలలో ప్రజా ఆశీస్సులు కోరుతూ కాంగ్రెస్ ముందు కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మద్దన కుంట,కురు బరపల్లి,వద్రహట్టి, మందలపల్లి తాండ,ముత్తుకూరు, ఉప్పర పల్లి, ఇటికేపల్లి,మీదిగా గుణే మోరబాగల్, హుస్సేన్ పురం,ఆచార్యపాలెం, గ్రామా లలో ప్రజాఆశీస్సులు కోరుతూ కాంగ్రెస్ పార్టీ ముందడుగు కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పాల్గొంటారని తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం నందు వార్షిక బడ్జెట్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ 2024 25 సంవత్సరంలో జరుగు వార్షిక బడ్జెట్, అభివృద్ధి ప్రణాళికలు పై శిక్షణ ఇవ్వడం జరిగిందని శిక్షణ అనంతరం ప్రధానోపా ధ్యాయులు పేరెంట్స్ కమిటీతో గ్రామ సభలు నిర్వహించి. పాఠశాల అభివృ ద్ధిపై, నివేదికలు తయారు చేయాలని తెలిపారు. ఈ నివేదికలను. ఈనెల 25వ తేదీ లోపల ఎమ్మార్సీ కార్యాలయాలకు చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 మోహన్ బాబు రిసోర్స్ పర్సన్ చంద్రశేఖర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే...జగన్ సిఎం కావాలి

గోరంట్లలో జోరుగా వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం

విశాలాంధ్ర-గోరంట్ల: రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా మళ్లీ 2024 లో అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు కోరారు, ఈ సందర్భంగా మూడవ సచివాలయం పరిధిలో ముమ్మరంగా ఇంటింటికి వెళ్తూ గత ప్రభుత్వ హయాంలో చేయని అభివృద్ధి నీ వివరిస్తూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో నిర్వహించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు, అలాగే గోరంట్ల పట్టణం లోని మూడవ సచివాలయ పరిధిలో గల రామాలయం వీది లో జరిగిన వైఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో సర్పంచ్ నాగేనాయక్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, టౌన్ కన్వీనర్ ధనుంజయ రెడ్డి, జగనన్న సచివాలయ సైన్యం (జెసిఎస్)మండల కన్వీనర్ కసిరెడ్డినరసింహారెడ్డి, జిల్లా కో ఆప్షన్ డాక్టర్ భాష, మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ నూర్ మహమ్మద్, మేదర కార్పొరేషన్ డైరెక్టర్ శంకర,ఎంపీటీసీ శేఖర్, వార్డ్ సభ్యులు రంగారెడ్డి , తులసి కుమార్, భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి,పరిగి శంకర, సచివాలయ కన్వీనర్లు మౌళి, కృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, మురళీధర్ రెడ్డి, వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

బిగ్ స్క్రీన్ పై వరల్డ్ కప్ ఫైనల్ ప్రదర్శన

విశాలాంధ్ర - కొత్తచెరువు : మండల క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఇండియా ఆస్ట్రేలియా మధ్య జరుగు క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్, కొత్తచెరువు జడ్పీ హైస్కూల్ గ్రౌండ్ నందు సాయంత్రం నాలుగు గంటల నుంచి బిగ్ స్క్రీన్ పై ప్రదర్శన చేయ బడును, ముచ్చటగా మూడవసారి భారత్ వరల్డ్ కప్ సాధించాలని ఆకాంక్షిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రతి క్రీడాకారుడు పాల్గొని, ఇండియన్ క్రికెట్ టీం కి తమ మద్దతు తెలియజేయాలని కొత్తచెరువు మండల క్రికెట్ అసోసియేషన్ తరపున కోరుచున్నాము.

ప్రజా ఆరోగ్యమే టీడీపీ ధ్యేయం

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: గౌరవ శాసన సభ్యులు నందమూరి. బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం నియోజకవర్గ ప్రజా ఆరోగ్యమే టిడిపి ధ్యేయమని, ఇందులో భాగంగానే ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా శుక్రవారం చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి గ్రామం కు రావడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆ గ్రామంలో అందరికీ వైద్య సేవలు డాక్టర్ లు.వైద్యసేవలు, అందించడం జరిగింది. జబ్బుకు తగిన, మందులు మాత్రలు పంపిణీ చేశారు. దీంతో ఆ గ్రామస్తులు ఆరోగ్య సేవలు అందించడంతో ఎమ్మెల్యే బాలకృష్ణకు, టిడిపి నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, శ్రీనివాసరెడ్డి. వెంకటశివారెడ్డి ,నరేష్ ,గోపి,రమేష్, శంకర,ఆదినారాయణ,గంగప్ప,లక్ష్మీదేవమ్మ,అంజినప్ప పాల్గొన్నారు.

అయోధ్య రామ మందిరం అక్షింతలకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-పెనుకొండ: అయోధ్య రామ మందిర నిర్మాణ కార్యక్రమం యొక్క స్వామి వారి అక్షింతలు పెనుకొండ జాతీయ రహదారి వై జంక్షన్ నుండి మిట్ట ఆంజనేయస్వామి గుడి మీదుగా అంబేద్కర్ సర్కిల్ మీదుగా శ్రీ క్రిష్ణ దేవరాయ సర్కిల్ నుండి రామభద్రాలయం వరకు మేల తాళాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బి.కె పార్థసారథి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత పట్టణ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గర్భిణీలకు అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ గ్రామాల నుండి వైద్య పరీక్షల కొరకు వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలకు వారి సహాయకులకు మరియు అనారోగ్యంతో వచ్చిన వారికి మరియు ఆరోగ్య కార్యకర్తలకు నారాయణ సేవలో భాగంగా సుమారు 130 మందికి అన్నదానము, వాటర్ పాకెట్లను అందజేసినారు. ఈ కార్యక్రమానికి కోట్ల చైతన్య కృష్ణ జన్మదిన సందర్భంగా డాక్టర్ రాజశేఖర్, అంజలీదేవి, రామకృష్ణ, మల్లేశ్వరమ్మ, రాజేశ్వరమ్మ, సహకరించి సేవలో పాల్గొన్నారు. నారాయణ సేవలో భాగంగా ప్రతి శు క్రవారం గర్భిణీలకు అన్నదానం చేస్తున్నామని సత్యసాయి సేవా సమితి తాలూకా అధ్యక్షులు శంకర్ తెలిపారు.

ఘనంగా గ్రంథాలయ మహోత్సవం

విశాలాంధ్ర-పరిగి: 56వ గ్రంథాలయ వార్షికోత్సవమును మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞానాన్ని పెంపొందించుకోవడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అంతేకా కుండా ప్రతి ఒక్క విద్యార్థి రోజుల్లో ఒక గంట పాటు గ్రంథాలయంలో గడపాల ని, తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు,లైబ్రరియన్ పాల్గొన్నారు.

అఖిల భారత సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయం నందు సింగల్ విండో అధ్యక్షులు మాగే చెరువు కొల్లప్ప అధ్యక్షతన 70వ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఈవో జయరాములు, బండ్లపల్లి ఫ్యాక్స్ సీఈవో రామాంజనేయులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం ఈ 70 సంవత్సరాలలో రైతులకు ఎనలేని సేవలు అందించిందని ప్రతి రైతు సహకార సంఘం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం నల్లగొండ్రాయనపల్లి, గుడిపల్లి గ్రామాలలో రాగులు కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి సుమారుగా రెండు గ్రామాలలోనూ 39క్వింటాల రాగులను క్వింటా 3846 రూపాయల ప్రభుత్వ మద్దతు ధర రైతుల నుంచి సేకరించామని అధ్యక్షులు కొల్లప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ నర్సింహులు, నాగమ్మ, సిబ్బంది మధు, సుదర్శన్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: పేదల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని, ఎంపిపి గాయత్రి రెడ్డప్ప రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ రాధా నాగరాజు, మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. కొత్త చెరువులోనే సచివాలయం వద్ద వైఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక నాయకులతో కలిసి వైసిపి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలను దశలవారీగా ప్రజలకు అమలు చేశారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించమన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలిపించాలని కోరారు, ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు అందాయా లేదా అని లబ్దిదారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, షాజహాన్, సోమశేఖర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, ఎంపిటిసి లక్ష్మీదేవి, రఫీ, సచివాలయ కన్వీనర్ కృష్ణమూర్తి, పెయింటర్ గిరి, కేశవ, ఎల్లప్ప, ముద్దల భాస్కర, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ లో రద్దు చేసిన 26 రకాల పథకాలను అమలు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ఎమ్మెల్యే శంకర్ నారాయణ క్యాంప్ కార్యాలయం నందు శుక్రవారం బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు తంగేడు కుంట ఆనంద్ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కలిసి రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ లోని రద్దు చేసిన 26 పథకాలను వెంటనే అమలు చేయాలని ఎస్సీల అభివృద్ధికి సంక్షేమానికి గురించి అసెంబ్లీలో చర్చించాలని ఎస్సీల నిధులు ఎస్సీలకు కేటాయించే విధంగా తీర్మానాలు చేయాలని పెనుకొండలోని ఎస్సీల యొక్క అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే శంకర్ నారాయణ కు బిజెపి నాయకులు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, అంగడి రామాంజనేయులు, రవి, అంజి, తదితర నాయకులు పాల్గొన్నారు.

జెండా ఎగరవేయకపోతే సంక్షేమ పథకాలు కట్..!

విశాలాంధ్ర -బుక్కరాయసముద్రం: బుక్కరాయసముద్రంలోప్రతి ఇంట వైకాపా జెండా ఎగరవేయకపోతే సంక్షేమ పథకాలను కట్ చేస్తామని గ్రామంలో కొంద రు వాలంటీర్లు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తు న్నారు.సోషల్ మీడియాలో కొందరు వాలంటీర్లు,వాట్సప్ గ్రూపులో ఫోటోలు , వీడియోస్ ప్రచారం చేయడం తో వైరల్ గా మారింది. బలవంతపు జెండాలు ఎగరవేయడం పట్ల ప్రతిపక్ష పార్టీలు,ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 18, నవంబర్ 2023

నవనందుల కోటలో.. కదం తొక్కిన మహిళాలోకం

కోలాటాలతో భారీ ప్రదర్శన...!

ప్రజానాట్యమండలి డప్పుచప్పుళ్లతో మారుమోగిన నంద్యాల

విశాలాంధ్ర-నంద్యాల: ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభల సందర్భంగా శుక్రవారం నంద్యాలలో మహిళలతో భారీ ప్రదర్శన జరిగింది. వందలాది మంది మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భారీగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి మహిళా సమాఖ్య ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డ్ వద్ద నుండి సభాస్థలి వేదిక ప్రముఖ పార్లమెంటేరియన్ గీతా ముఖర్జీ సభావేదిక వరకు భారీ ప్రదర్శనగా మహిళలు తరలి వచ్చారు. 15వ రాష్ట్ర మహాసభల చిహ్నంగా ప్రదర్శన అగ్రభాగాన 15 మంది మహిళా సమాఖ్య పతాకాలను చేతబూని అగ్రభాగాన నిలిచారు.తరలివచ్చిన మహిళా లోకంతో స్థానిక బయలుదేరి రాజ్‌టాకీస్ సర్కిల్, శ్రీనివాస సెంటర్, మున్సిపల్ టౌన్‌హాల్‌కు చేరుకున్నారు. ప్రదర్శనలో ప్రజానాట్యమండలి డప్పు చప్పులతో నవనందుల కోట మారుమ్రోగింది. బాలికల కోలాటాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు అక్కినేని వనజ, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జయలక్ష్మి, దుర్గ భవాని,సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు, కర్నూలు, నంద్యాల జిల్లా కార్యదర్శులు గిడ్డయ్య, రంగనాయుడు, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, మహిళా సమాఖ్య నాయకులు విమల, బషీరునిసా, సుగుణమ్మ, రాణి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, కర్నూలు జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నాగరాముడు, ధనుంజయుడు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, నాయకులు సుబ్బరాయుడు, శ్రీను, చెన్నయ్యతో పాటు సీపీఐ అనుబంధ సంఘాల నేతలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామాలు

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : వైసీపీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో దర్శనమిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసి కృష్ణమ్మ మండిపడ్డారు. శుక్రవారం మండలంలోని సంతకులూరులో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాలపై కపట ప్రేమ చూపిస్తూ దోచుకుని దాచుకోవడంలో నిమగ్నమవ్వడం జరిగిందని చెప్పుకొచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో కనీస అవసరాలు చర్చిలను స్థితిలో పాలకులు ఉన్నారాన్న విషయాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించకుండా డ్రైనేజీ,సిసి రోడ్ల మరమ్మతులు చేపట్టకుండా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వం దక్కిందన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు గ్రామాలను అభివృద్ధి చేస్తూ,ప్రతి సంక్షేమ పథకాన్ని మహాశక్తి పథకం పేరుతో మహిళలకు మేలు చేయడం జరుగుతుందని, తల్లికి వందనం పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు ఆర్థికసాయం చేయడం, ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.టీడీపీ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వం అమలుపరచకపోవడం సిగ్గుచేటన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే దిశలో కృషి చేయడం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళి తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కుడిసి రామకృష్ణ, సాధిక్‌వలి, సంతకులూరు రాఘవరెడ్డి, బాబు రావు, లక్ష్మీకాంత్‌రెడ్డి, చిరంజీవి, సురేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే మాలక్ష్యం

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న ఆర్డబ్ల్యూఎస్ నూతన భవన కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామున్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్‌రెడ్డిలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సదుపాయాలతో సుమారు రూ. 1.10 కోట్ల ఖర్చు చేయడం జరిగిందన్నారు. అలాగే నంద్యాల మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన నీటి సమస్య ఈకార్యాలయ నిర్వహణ ద్వారా పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అందువల్ల గ్రామాలకు తాగు నీటి సమస్య ఉండదన్నారు.అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఈ కార్యాలయం శిథిలావస్థకు చేరిన పరిస్థితిని గమనించి ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందన్నారు. దీంతో కార్యాలయ నిర్మాణానికి రూ. 1.10 కోట్లు మంజూరు కావడంతో కార్యాలయం పూర్తి చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ నాగిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంశావళి, కౌన్సిలర్ కలాం భాష, నాయకులు అనిల్ అమృతారాజ్ సోమశేఖర్ రెడ్డి, పార్థుడు, నాగరాజు, అప్పన్నగౌడ్, రాజా, జలీల్, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా 3 గంటలు నిలిపివేత

విశాలాంధ్ర కృష్ణగిరి : మండల పరిధిలోని కంబాలపాడు ,లక్కసాగరం సబ్ స్టేషన్ల కింద ఉండే గ్రామాలకు 3 గంటలు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ మద్దిలేటి అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి విద్యుత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరమతుల నిమిత్తమై కంబాలపాడు,లక్కసాగరం సబ్‌స్టేషన్లో కింద ఉన్న గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన అన్నారు. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు అగ్రికల్చర్‌కు విద్యుత్ సరఫరా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని కంబాలపాడు, పెనుమాడ, బాపలదొడ్డి, గూడెంపాడు అమకతాడు, పుట్లూరు, కర్లకుంట,మాదాపురం, తెగదొడ్డి, లక్కసాగరం, పందర్లపల్లె, లాల్మాన్ పల్లె,సంగాల,చుంచు ఎర్రగుడి తదితర గ్రామాల రైతులు గమనించగలరని ఆయన తెలిపారు.

మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500, అడిగి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికిరూ.15వేలుఅందించడం జరుగుతుందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కా రెడ్డి తనయుడు తెలుగు యువత కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దకడబూరు హెచ్ మురువణి గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి రావడానికి మీ అమూల్యమైన ఓటు తెలుగుదేశానికి వేసి మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాలకుర్తి తిక్కారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సత్యన్న గౌడ్,లారి రంగన్న, చంటోడు, ఎంపీటీసీ సభ్యులు జాన్, సురేష్, యోహెహాన్, మహబూబ్ బాషా, చెన్నకేశవులు, దస్తగిరి, నరసయ్య, తెలుగు యువత చెన్నకేశవ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

మోడీకి మహిళలంటే గౌరవం లేదు

మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి

28 దేశాల్లో మహిళలు సమర్థవంతంగా పాలన చేస్తున్నారు

2024లో మహిళా చట్టం నమోదు చేయాలి

మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలి- అక్కినేని వనజ

విశాలాంధ్ర -నంద్యాల :మోడీకి మహిళలు అంటే గౌరవం లేదని, పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి కూడా ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం మహిళల పట్ల మోడీకి ఉన్న గౌరవం ఏంటో అర్థమవుతోందని మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు అక్కినేని వనజ విమర్శించారు. మణిపూర్ ఘటన చాలా సిగ్గుచేటన్నారు. 76 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో అర్ధనగ్నంగా మహిళలను ఊరేగించడం దురదృష్టకరమని, ప్రధాని మోడీ ఈ విషయాన్ని ఖండించకపోవడం అత్యంత దారుణమన్నారు. మహిళల పట్ల మోడీకున్న గౌరవమేంటో అర్థమవుతుందన్నారు. మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాడు గీతా ముఖర్జీ పార్లమెంటులో మహిళా బిల్లును అనాడే ప్రవేశపెట్టాలన, దాన్ని బిజెపి అడ్డుకుందన్నారు. మహిళాబిల్లు 2024 కూడా ఉపయోగపడే అవకాశం లేదన్నారు. ప్రపంచంలో దాదాపు 28 దేశాల్లో మహిళలు అత్యంత సమర్థవంతంగా పాలన సాగిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. సాఫ్ట్వేర్ రంగంలో కూడా స్త్రీలు పురుషుల కంటే సమర్థవంతంగా పని చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత లక్ష్యంగా పనిచేయాలని ఆమె కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేస్తుందని ముఖ్యంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయాలని చూడడం అత్యంత దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం 25 లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్ రుణాలను రద్దు చేయడం దుర్మార్గమన్నారు.మోడీ, అమిత్‌షాలు, ఆదానీ, అంబానీలకు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అప్పనంగా అప్పజెబుతున్నారని విమర్శించారు. ఎంతోమంది మేధావులను ప్రశ్నించే గొంతులను నొక్కి అక్రమ కేసులు బనాయించి జైళ్ళలో పెడుతున్నారని ఆమె పేర్కొన్నారు. బ్లాక్ మెయిల్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలను భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసు కోవడం లేదన్నారు. మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలని ఈ మహాసభ వేదికగా చర్చించి ఆ దిశగా తీర్మానాలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మహిళ రక్షణ చట్టాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు.

భారతదేశ భవిష్యత్తు యువత మహిళలపై ఆధారపడి ఉంది
సీపీఐ రాష్ట్ర సహా కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు

భారతదేశ భవిష్యత్తు ఒకవైపు యువత మరోవైపు మహిళలపై ఆధారపడి ఉందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. సతీసహగమన దురాచారాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి నాడు రాజారామ్మోహన్‌రాయ్, వీరేశలింగంలాంటి సంఘ సంస్కర్తలకు అండగా మహిళలు నిలిచారన్నారు. మోడీ పార్లమెంటులో మహిళాచట్టం చేసి మహిళల ఓట్లు కొల్లగొట్టడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. 9 సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం 115 లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందన్నారు డాలర్ విలువ 86 రూపాయలకు ఎందుకు పడిపోయిందో మోడీ సమాధానం చెప్పాలన్నారు. మాటల మాంత్రికుడిగా మోడీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో బిజెపికి ఘోర పరాజయంతప్పదని సర్వేలు చెబుతున్నాయన్నారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై బలహీనవర్గాలపై దాడులు, అత్యాచారాలు, మానభంగాలు జరుగుతుంటే పాలకులు ప్రశ్నించకపోవడం దుర్మార్గమన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసిందని విమర్శించారు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి 18 జిల్లాల్లో 440 మండలాల్లో కరువు విలయతాండవం చేస్తుంటే ఏమాత్రం పట్టించు కోకపోవడం దుర్మార్గమన్నారు. కరువు నివారణ చర్యలు చేపట్టడంలో జగన్ విఫలమయ్యారని విమర్శించారు. మహిళలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. మహిళలను విద్య, వ్యాపార, రాజకీయ రంగాల్లో సమాన హక్కులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి దశలవారీగా మద్యపానం నిషేధం చేస్తామని చెప్పి నేడు విపరీతంగా బెల్టు షాపులు ఏర్పాటు చేశారని విమర్శించారు. మహిళలు సంపూర్ణ మద్యపానం నిషేధం దిశగా పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ విమల, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని తదితరులు హాజరై ప్రసంగించారు.

ఈ సభలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు, కర్నూలు, నంద్యాల జిల్లా కార్యదర్శులు గిడ్డయ్య, రంగనాయుడు, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, మహిళా సమాఖ్య నాయకులు విమల, బషీరునిసా, సుగుణమ్మ, రాణి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, కర్నూల్ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నాగరాముడు, ధనుంజయుడు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, జిల్లా కార్యావర్గ సభ్యులు సుంకయ్య, రాధాకృష్ణ, లక్ష్మి నారాయణ, మోటా రాముడు, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, నాయకులు సుబ్బరాయుడు, శ్రీనువాసులు, చెన్నయ్యతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.